షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 231 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం, 03 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 231 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE July 03, 2024 PAGES : 8 PRICE : 3/-

## రాష్ట్రంలో కొత్తగా పలు జిల్లాలకు కలెక్టర్లు

11మందిని బదిలీ చేస్తూ సిఎస్ ఉత్తర్వులు

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్

అమరావతి,జూలై2(షణ్ముఖవెలుగు): రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం బదిలీ చేసింది. వివిధ జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. వివిధ జిల్లాల కలెక్టర్లుగా మిగతా 2లో..



# ఘోర దుర్ఘటన..

## ఉత్తర్‌ప్రదేశ్‌లో పెను విషాదం

సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట

దాదాపు 87మంది మృతి చెందినట్లు గుర్తింపు

సమీప ఆస్పత్రులకు క్షతగాత్రుల తరలింపు

ప్రధాని మోడీ, సిఎం యోగీ తదితరుల దిగ్భ్రాంతి

సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు



లక్నో,జూలై2(షణ్ముఖవెలుగు): ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 87 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 50-60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన మిగతా 2లో..

## నీట్‌పై చర్చించడి..

విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి

ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

రాహుల్ వ్యాఖ్యలపై లోక్‌సభలో దుమారం

పలు అంశాలను తొలగిస్తూ స్పీకర్ ఆదేశం

మోదీ ప్రపంచంలో అవన్నీ సాధ్యమే: రాహుల్

న్యూఢిల్లీ,జూలై2(షణ్ముఖవెలుగు): ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. మిగతా 2లో..



## ఈ పదేళ్లలో దేశం అన్నిరంగాల్లో

# దూసుకుపోతోంది

గతమంతా కుంభకోణాలు.. అవినీతిమయం

దేశాన్ని దివాళాతీయించిన కాంగ్రెస్ పాలన

దశాబ్దాలుగా బుజ్జగింపు రాజకీయాలు సాగించారు



రక్షణరంగం ఆధునీకతను సంతరించుకుంది

కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

ఎపి సహా అనేక రాష్ట్రాల్లో ఎన్‌డిఎ పాలన ఏర్పడింది

రాహుల్‌గాంధీవి పిల్ల చేష్టలు.. హిందువులను అవమానించారు

ఈ దేశం రాహుల్‌ను ఎప్పటికీ క్షమించదు

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధానిమోడీ

మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు

నీట్ దోషులను వదిలే ప్రసక్తిలేదు

లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

లోక్‌సభ సమావేశాలు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ,జూలై2(షణ్ముఖవెలుగు): కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోడీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిధ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకుపోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది.. 'ఈ దేశంలో మార్పు రాదా?' అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో మిగతా 2లో..

## అమ్మాయి మిస్సింగ్ కేసును ఛేదించిన

# పోలీసులు

ప్రియుడితో కలసి కాశ్మీర్‌లో ఉంటున్నట్లు గుర్తింపు

ప్రభుత్వం తలచకుంటే ఏమయినా చేయగలదు

ఉప్పాడ తీరం కోతపైనా అధ్యయనం చేస్తా

మీడియా సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

డిప్యూటీ సిఎం సీరియస్ వార్నింగ్‌తో కేసు పరిష్కారం

మిస్సింగ్ కేసులను వెంటనే కనిపెట్టిన పోలీసులు

జమ్ములో జంటను గుర్తించిన ప్రత్యేక బృందం



కాకినాడ,జూలై2(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల తన కూతురు కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. మిగతా 2లో..

## కృష్ణా డెల్టాకు నేడు సాగు, తాగు నీరు విడుదల

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



## గత ప్రభుత్వ విధానాలతో

# నిర్మాణరంగం కుదేలు

ఇసుక మాఫియాతో దెబ్బతిన్న సామాన్యులు

ఉచిత ఇసుక పాలసీతో గతంలో మంచి ఫలితాలు

ధరల పెరుగుదలపైనా కార్యాచరణ సిద్ధం

అధికారులు, మంత్రులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,జూలై2(షణ్ముఖవెలుగు): గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ధరల పెరుగుదల వల్ల సామాన్యులు ఇక్కట్లు పడుతున్నందున ధరల నియంత్రణపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైకాపా ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో మిగతా 2లో..

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

రాష్ట్రానికి సాయంపైనే ప్రధానంగా దృష్టి

ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్‌లతో చర్చలు

అమరావతి,జూలై2(షణ్ముఖవెలుగు): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సాయంత్రం దిల్లీకి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి చేపట్టే దిల్లీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మిగతా 2లో..

## స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

క్లీనర్ మృతి..పలువురు విద్యార్థులకు గాయాలు

నెల్లూరు,జూలై2(షణ్ముఖవెలుగు): నెల్లూరు జిల్లా కావలి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంతో 15 మంది పాఠశాల విద్యార్థులు గాయపడగా లారీ క్లీనర్ మృతి చెందాడు. టోల్‌ప్లాజా వద్ద స్కూల్ బస్సును వెనుక నుంచి వచ్చి లారీ ఢీ కొట్టింది. దీంతో బస్సు బోల్తాపడి 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మిగతా 2లో..

## రెండు ఎమ్మెల్సీ స్థానాలకు 12న ఎన్నికలు

రామచంద్రయ్య, హరిప్రసాద్‌ల నామినేషన్లు

అమరావతి,జూలై2(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నికలకు మంగళవారం కూటమి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరుపున, మాజీ మంత్రి రామ చంద్రయ్య జనసేన తరుపున హరిప్రసాద్ నామినేషన్లు వేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న మిగతా 2లో..

## విజయవాడకు

# మాజీ సిఎం జగన్

గనంగా స్వాగతం పలికిన వైకాపా నేతలు

నేరుగా తాడేపల్లి నివాసం చేరిక



విజయవాడ,జూలై2(షణ్ముఖవెలుగు): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి తాడేపల్లి నివాసానికి తిరిగి వచ్చారు. మధ్యాహ్నం సమయంలో విజయవాడ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వెల్లంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు ఎయిర్ పోర్టుకు వచ్చారు. వారంతా సీఎం సీఎం అనే నినాదాలు చేశారు. జగన్ వారినందర్నీ పలకరిస్తూ వెళ్లారు. కొంత మంది కార్యకర్తల దగ్గరకు వెళ్లి మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా తాడేపల్లి నివాసానికి వెళ్లారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత అసెంబ్లీలో మిగతా 2లో..

## ఎపిలోనూ అనుమతుల్లేకుండా

# వైసిపి నిర్మాణాలు

హైకోర్టు స్టేటస్‌కోతో ఆగిన కూల్చివేతలు మిగతా 2లో..

అమరావతి,జూలై2(షణ్ముఖవెలుగు): ఏపీలో వైసీపీ కార్యాలయాల అంశం వివాదాస్పదమయింది. వైసీపీ అన్ని జిల్లాల్లోనూ భారీ ప్యాలెస్‌ల తరహాలో నిర్మాణాలు చేపట్టింది. ఒక్క జిల్లాలో మినహా మరే జిల్లాలోనూ అనుమతులు లేకపోవడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అప్పటికే మంగళగిరిలో నిర్మిస్తున్న పార్టీ కార్యాలయాన్ని తెల్లవారు జామున కూల్చేశారు. మిగతా కార్యాలయాలను కూడా కూల్చేస్తారన్న ఆందోళనతో వైసీపీ పార్టీ అత్యవసరంగా కోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఈ పిటిషన్లపై విచారణ జరిపి స్టేటస్ కో విధించింది. తుది తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పు చెప్పే వరకూ తదుపరి చర్యలు తీసుకోవద్దని మిగతా 2లో..



## మరోసారి టెట్ నిర్వహణకు నోటిఫికేషన్

అమరావతి,జూలై2(షణ్ముఖవెలుగు): ఎపి రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మెగా డీఎస్సీ నిర్వహించే ముందే మరోసారి టెట్ నిర్వహణకు ఎపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జూలై 2 నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. ఎపిలో 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డిఎస్‌సి నిర్వహించనున్న సమయంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు నోటిఫికేషన్ విడుదలైంది. ఆగస్టు 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు టెట్ పరీక్షలు

షణ్ముఖ
# వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



## రాష్ట్రంలో కొత్తగా పలు జిల్లాలకు కలెక్టర్లు

మొదటిపేజీ తరువాయి..

నియమించింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్‌ను బదిలీ చేసింది. ఇక పార్వతీపురం జిల్లా కలెక్టర్‌గా ఏ శ్యామ్ ప్రసాద్‌ని నియమించింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా కె. విజయ, కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్ , పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పి. అరుణ్ బాబు, నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఆనంద్, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి. వెంకటేశ్వర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకురి శ్రీధర్, కడప జిల్లా కలెక్టర్‌గా తోలేటి శివశంకర్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ బి. రాజకుమారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా హరేందిరా ప్రసాద్‌ను నియమించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని నలుగురు సీనియర్ ఐపీఎస్‌లను ఇటీవల బదిలీ చేసింది. ఆ కొద్ది రోజులకే పలువురు ఐఏఎస్ అధికారులను సైతం ఏపీ ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల కొలువు తీరింది. ఆ క్రమంలో సుపరిపాలన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తున్న విషయం విదితమే.

## కృష్ణా డెల్టాకు నేడు సాగు, తాగు నీరు విడుదల

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ఏలూరు,జూలై2(షణ్ముఖవెలుగు): పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా 890 క్యూసెక్కులు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 1000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. మంగళవారం ఏలూరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడారు. ÷ూజా వరదల కారణంగా గోదావరి నది నుంచి 3 వేల క్యూసెక్కుల నీరు వృధా అవుతుందన్నారు. ఇక పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను ప్రారంభించిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడేకే దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇదే కృష్ణా, రాయలసీమకు ఆధారంగా మారిందని ఆయన గుర్తు చేశారు. ÷రిళిలవరం ప్రాజెక్ట్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ ఒక శాపమని అభివర్ణించారు. పులిచింతల ప్రాజెక్ట్‌లో 30 నుంచి 35 టీఎంసీల నీరు నిల్వ చేస్తారని.. అయితే ప్రస్తుతం అర టీఎంసీ నీరు మాత్రమే ఆ ప్రాజెక్ట్‌లో నిల్వ ఉందన్నారు. ఈ నిర్లక్ష్యానికి కారణం నాటి సీఎం వైఎస్ జగనేనని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

## విజయవాడకు మాజీ సీఎం జగన్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే వరకూ తాడేపల్లి నివాసంలో ఉన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఎన్నికలో కూడా పాల్గొనకుండా పులివెందుల పర్యటనకు వెళ్లారు. అక్కడ మూడు రోజులుగా ఉన్న తర్వాత బెంగళూరు వెళ్లారు. కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుని ఆయన తిరిగి తాడేపల్లికి వచ్చారు. ఇక నుంచి పార్ట ఓటమిపై ఆయన సమీక్షలు చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈవీఎంలను నిందిస్తూ కూర్చుకోవడం కన్నా వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ఓటమికి కారణాలను విశ్లేషించుకోవడం మంచిదని భావిస్తున్నారు. కొంత మంది సీనియర్ నేతలతో జగన్ ఇప్పటికే సమావేశం అయ్యారు. అయితే అవన్నీ క్యాజువల్ మీటింగ్స్. ఓటమికి కారణాలు తేల్చే సమావేశాలను ఇంకా పెట్టలేదు. ఇప్పుడు నియోజకవర్గాల వారీగా లేదా జిల్లాల వారీగా సమావేశాలు పెట్టాలని అనుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం.. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమ కేసులు, దాడులు వంటి ఘటనలన్నింటినీ బయటకు తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది నేతలు ఆజ్ఞాతంలోకి వెళ్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో క్యాడర్ కు భరోసా ఇచ్చేందుకు జగన్ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన ఘటనల్లో బాధితుల్ని పరామర్శిస్తానని అందరికీ అండగా ఉంటానని ప్రకటించారు. వైసీపీ ఓడిపోయిందని చాలా మంది ఆత్మహత్యలు చేసుకోవడం .. మనస్తాపంతో గుండెపోటుకు గురవడం వంటి ఘటనల్లో పెద్ద ఎత్తున జనం చనిపోయారని వారందరికీ ఓదార్పునిచ్చేలా యాత్ర చేస్తానని జగన్ ఇప్పటికే చెప్పారు. డిసెంబర్ లేదా జనవరి నుంచి యాత్ర ప్రారంభమవుతుందని జగన్ చెప్పారు. ప్రభుత్వంపై ఇప్పుడే విమర్శలు చేయబోమని .. తాము సమయం ఇస్తామని .. ఆరు నెలల తర్వాత హామీల అమలును చూసి ఉద్యమిస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు.

### ఎపిలోనూ అనుమతుల్లేకుండా
## వైసిపి నిర్మాణాలు

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. ఇప్పుడు కోర్టు ఏ నిర్ణయం ప్రకటిస్తుందన్నదానిపైనా వైసీపీ ఆఫీసుల భవితవ్యం ఆధారపడి ఉంటుంది. అక్రమ కట్టడాలను కాపాడమని ఏ కోర్టు చెప్పదని తీర్పు రాగానే కూల్చివేతలు ఖాయమని టీడీపీ నేతలంటున్నారు. అలాంటి పరిస్థితే తెలంగాణలో బీఆర్ఎస్ ఆఫీసుకు రావడంతో... ఇక్కడ కూడా కూల్చివేతల్లాంటి చర్యలు తీసుకుంటారా అన్న చర్చ ప్రారంభమయింది.

### అమ్మాయి మిస్సింగ్ కేసును ఛేదించిన
## పోలీసులు

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తలచుకుంటే ఏం చేయగలదు అని నిరూపించడానికే అని అన్నారు. గత అయిదేళ్లలో ఎంత మంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలిక రాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలు గమనించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆడపిల్లల అదృశ్యంపైన పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా చూస్తానని అన్నారు. పోలీసుల సంఖ్యాబలం పెరగాల్సిన అవసరం ఉంది. ఉప్పాడ తీరం కోతకు గురవుతున్న నేపథ్యంలో దాన్ని ఎలా రక్షించుకోవాలనే అంశంపై క్షేత్రస్థాయి పర్యటన చేస్తా. ఈ పర్యటన పూర్తయ్యేలా సహకరించాలని అక్కడి యువతను కోరుతున్నా. తీరం కోత గురించి నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. ఎక్కువ మంది తెలుగు వాళ్లు విదేశాల్లో ప్రస్తుతం సీఈవోలుగా ఉన్నారు. మనదేశానికి, రాష్ట్రానికి సంబంధించిన యువత ప్రతిభను ఇక్కడే వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలి. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ అన్నారు. భీమవరానికి చెందిన శివకుమారి కుమార్తె 9 నెలల కిందట మిస్ అయింది. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది కానీ.. పోలీసులు నిర్లక్ష్యం చేశారు. ఎవరికి గోడు వెళ్లబోసుకున్నా వినిపించుకున్న వారు లేరు. కానీ జనసేన అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తమ బాధ వెల్లడించిన వారంలోనే వారికి ఉపశమనం లభించింది. వారి కుమార్తె ఆచూకీ తెలిసింది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. విజయవాడలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భీమవరానికి చెందిన శివకుమారి పాల్గొన్నారు. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అనీ... ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని పవన్ కల్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. మాచవరం పోలీస్ స్టేషన్లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని వేదన చెందారు.
కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకు ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్ కు పంపించారు. స్వయంగా డిప్యూటీ సీఎం ఆదేశించడంతో పోలీసులు కేసును సీరియస్ గా తీసుకున్నారు. యువతి విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడుతో జమ్మూలో ఉన్నట్లు గుర్తించి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. జమ్మూ నుంచి ఇద్దరినీ విజయవాడకు స్పెషల్ టీం తీసుకు వస్తోంది. పవన్ కల్యాణ్ గతంలో ఏపీలో యువతుల మిస్సింగ్ కేసులు ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు.

## నీట్‌పై చర్చించడి..

మొదటిపేజీ తరువాయి..

సోమవారం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో సోమవారం చేసిన ప్రసంగం తీవ్ర దుమారానికి కారణమైంది. దీంతో స్పీకర్ ఆయన ప్రంగంలోని పలు వ్యాఖ్యలను తొలించాలని ఆదేశించారు. తన ప్రసంగంలో రాహుల్ కేంద్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివిధ మతాలకు సంబంధించిన అంశాలను ఆయన సభలో ప్రస్తావించారు. ముఖ్యంగా ప్రధాని మోదీని టా÷-గ్గ÷ట్ చేస్తూ.. కేందప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ప్రసంగంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మరోవైపు రాహుల్ వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా బీజేపీ నేతలు ఖండించారు. హిందువులను అవమానించేలా రాహుల్ మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే రాహుల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే రాహుల్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను బీజేపీ సభ్యులు కోరారు. దీంతో రాహుల్‌పై లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా చర్యలు తీసుకున్నారు. రాహుల్ గాంధీ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ పేర్కొంది. లోక్‌సభ స్పీకర్ ఆదేశాలతోనే రాహుల్ ప్రసంగంలో కొన్ని కామెంట్లు తొలగించామన్నారు. హిందూమతాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యతో పాటు బీజేపీ, ఆర్ఎస్ఎస్, మోదీ, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన కొన్ని వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం తెలిపింది. జై సంవిధాన్ అంటూ చర్చను ప్రారంభించిన రాహుల్ గాంధీ గంట 40 నిమిషాల పాటు లోక్‌సభలో ప్రసంగించారు. ప్రతిపక్ష నేత ప్రసంగంపై పదేపదే పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కూడా రెండు సార్లు జోక్యం చేసుకుని రాహుల్ వ్యాఖ్యలను ఖండించారు. తాను ప్రసంగిస్తున్న వేళ రాహుల్ సభలో కొన్ని మతపరమైన ఫొటోలను రాహుల్ చూపించారు. దీనిపై అధికారపక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. చివరకు బీజేపీ ఎంపీల ఫిర్యాదుతో స్పీకర్ రాహుల్ ప్రసంగంలో కొన్ని వ్యాఖ్యలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోని. నిజం ఎప్పటికీ నిజమే అని రాహుల్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు హాజర

## ఘోర దుర్ఘటన..



మొదటిపేజీ తరువాయి..

సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.'ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని అమిత్ షా, తెలిపారు. హాథ్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. భోలే బాబా సత్సంగం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు.



### గత ప్రభుత్వ విధానాలతో
## నిర్మాణరంగం కుదేలు

మొదటిపేజీ తరువాయి..

తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు... తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు తెలిపారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయన్నారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని వివరించారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా ఎలాంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని వెల్లడించారు. తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని సీఎం .. అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే... తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు.. ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటు లోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న ప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా... ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. నిత్యావసర సరకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరకుల ధరలపై వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖల అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని వెల్లడించారు. ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతుబజార్లు ఉన్నాయని అధికారులు చెప్పగా, నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని చంద్రబాబు అన్నారు. మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు సమీక్షల్లో పాల్గొన్నారు.



### ఈ పదేళ్లలో దేశం అన్నిరంగాల్లో
## దూసుకుపోతోంది

మొదటిపేజీ తరువాయి..

యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రధాని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటిం చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. అయితే మోడీ ప్రసంగిస్తున్నంత సేపు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ ఆటంకపరిచే యత్నాలు కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపుర్ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని అన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు 'మణిపుర్.. మణిపుర్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు. అయినా మోడీ వారి నిరసనలు లెక్క చేయకుండా తాను చెప్పదల్చుకున్నది చెప్పారు. ఈ క్రమంలో విపక్ష నేత రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు చిద్విలాసంగా కనిపించారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్ని అబద్ధాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడుసార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రయిక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలని మోదీ హితవు పలికారు. వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతిరహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం. మా పథకాలన్నీ అట్టడుగు వర్గాలకు చేరాలనేదే మా విధానం అని ప్రధాని తెలిపారు. 2014కు ముందు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి దేశంలో ఎక్కడపడితే అక్కడ దాడులు చేసేవారు. మేం వచ్చాకే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాం. సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని చిందులేస్తున్న వారు.. జమ్మూకశ్మీర్‌లో దాన్ని అమలు చేయలేక.. అంబేడ్కర్‌ను అవమానించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించాకే అక్కడ శాంతిభద్రతలు మెరుగయ్యాయి. అక్కడ రాళ్ల దాడులు తగ్గాయి. గతంలో దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారు. 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసింది. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశామని మోదీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మా కూటమి క్వీన్ స్వీప్ చేసింది. ఒడిశాలో జగన్నాథుడి ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అనేక రాష్ట్రాలు భాజపా పాలనను కోరుకుంటున్నాయని మోదీ తెలిపారు. ఇకపోతే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ సోమవారం లోక్ సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మోదీ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ చేసిన ఆ వ్యాఖ్యలు దేశ ప్రజలు చాలా ఏళ్ల వరకూ మర్చిపోబోరని.. హిందువులది హింసాత్మక వైఖరి అని రాహుల్ మాట్లాడడం ద్వారా ఆయన సానుభూతి పొందాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలపై దేశ ప్రజలు కూడా ఆలోచన చేయాలని మోదీ పిలుపు ఇచ్చారు. హిందువులు ఎంత సంయమనస్కులో ప్రపంచానికి తెలుసన్నారు. ఆనాడు చికాగో సదస్సులో స్వామి వివేకానంద చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సభలో చిన్నపిల్లల చేష్టలు చూస్తున్నాం. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు చాలాసార్లు బయటపడ్డాయి. ఆయన కన్నుకొడతారు.. ఆలింగనం చేసుకుంటారు. సానుభూతి పొందేందుకు ఆడిన పిల్లాడి డ్రామాలు అందరూ చూశారు. రాహుల్ చెప్పేవి అన్నీ అబద్ధాలు అని తేలిపోయాయి. సభా మర్యాదలను కూడా తగ్గించేలా వారు వ్యవహరించడం చూస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా నిన్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయేమో అని అందరూ చూసుకున్నారు. ఆ పార్టీ చెప్పే అబద్ధాలు కాంగ్రెస్ కు మరింత నష్టం కలిగిస్తాయని అన్నారు. దళిత, ఓబీసీ వ్యతిరేక వైఖరి వల్లే అంబేడ్కర్, నెహ్రూ కేబినెట్ నుంచి వైదొలిగారు. హిందువులది హింసాత్మక వైఖరి అంటారా? ఇదేనా మీ సంస్కారం. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలు ఎన్నో ఏళ్ల వరకు మర్చిపోరు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంస్కారం ఇదేనా? ఆయన మాటలు క్షమించరానివి. హిందువులపై నిందలు వేయడం ఫ్యాషన్ అయిపోయింది. దీన్ని సహించేది లేదు. హిందువులు అప్రమత్తంగా ఉండాలి. ఈశ్వరుడి రూపం దర్శనం కోసం.. సభలో ప్రదర్శన కోసం కాదు.

## స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

మొదటిపేజీ తరువాయి..

లారీ క్లీనర్ మృతి చెందాడు. గాయపడ్డ విద్యార్థులకు హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిపి 36 మంది వరకు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాపరెడ్డికి చెందిన పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా డివైడర్ ఏర్పాటు చేయడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కావలి సమీపంలో పాఠశాల బస్సును లారీ ఢీకొన్న ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకే పేర్కొన్నారు. గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. స్కూలు యాజమాన్యాలు బస్సులన్నింటినీ కండీషన్‌లో ఉంచుకోవాలని సూచించారు

## రెండు ఎమ్మెల్సీ స్థానాలకు 12న ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

సి. రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వీరిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దీంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 12న ఉప ఎన్నిక జరుగనుంది. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి. హరిప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. శాసనసభలో ఎన్డీయే కూటమికి ఉన్న సంఖ్యాబలం చూస్తే ఎమ్మెల్సీలుగా వారిద్దరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం లాంఛనమేనని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి.

## మరోసారి టెట్ నిర్వహణకు నోటిఫికేషన్


మొదటిపేజీ తరువాయి..

జరగనున్నాయి. ఆగస్టు 25న తుది కీ విడుదల చేసి.. 30న టెట్ ఫలితాలను ప్రకటిస్తారు. ఆన్‌లైన్ విధానంలో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇ౹ఱ.జూ.ఱనీల.తిని వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. మరోవైపు ? మెగా డిఎస్‌సికి వచ్చే వారం ప్రత్యేక ప్రకటన విడుదల చేయనున్నారు. డిఎస్‌సిలో టెట్‌కు 20 శాతం వెయిటేజీ ఉన్న సంగతి తెలిసిందే. నోటిఫికేషన్, ఇన్‌ఫర్మేషన్ బులిటెన్, షెడ్యూల్, సిలబస్‌తోపాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధివిధానాలను ఖరారు చేసినట్లు పేర్కొన్నారు.

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి..

తదితరులతో చర్చలు జరపనున్నట్టు సమాచారం. విభజన హామీల అమలుపైనా చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నేతలతో చంద్రబాబు చర్చించనున్నట్టు తెలుస్తోంది. గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి హస్తినకు వెళ్తుండడంతో చంద్రబాబు పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. సాయంత్రం 5 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం వెళతారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నాయకులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నట్టుగా తెలుస్తోంది. గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ పెద్దల వద్ద చంద్రబాబు ప్రస్తావించనున్నారు. కాగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రాష్ట్రంలో పాలనను గాడిలో పెట్టడంపై సీఎం చంద్రబాబు పూర్తిస్థాయిలో దృష్టిసారించారు. గత ప్రభుత్వ పాలన వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర పురోగతి కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న అన్ని అంశాలపై ఫోకస్ చేస్తున్నారు.



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 2)
వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఆమె ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్మాణ పనులు, ముంపు గ్రామాలు, వారికి కల్పిస్తున్న పునరావాస కాలనీలను సందర్శించారు. వీటి స్థితిగతులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు గ్రామమైన కలనూతల ప్రజలతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా వారికి అందుతున్న ప్రభుత్వ సేవలు, గ్రామంలో తాగునీటి సరఫరా, మౌలిక వసతులు పై వారితో చర్చించారు. ఈ ప్రాజెక్టు వలన తాము నిర్వాసితులమవుతున్నామని ప్రజలు చెప్పారు. తమకు సహేతుకమైన పరిహారం అందిస్తే ఈ గ్రామాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నిర్వాసితులను గుర్తించడానికి కటాఫ్ తేదీని పెంచాలనీ వారు కోరారు. తద్వారా తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. కాగా, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని అన్ని సమస్యలను పరిష్కరించి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. అప్పటివరకు ఇక్కడ ఉంటున్న ప్రజలకు ప్రభుత్వపరంగా అవసరమైన సేవలు అందేలా చూస్తామని తెలిపారు. నిర్వాసితులకు వేములకోటలో కేటాయించిన పునరావాస - పునర్నిర్మాణ కాలనీని కలెక్టర్ సందర్శించారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ప్రాజెక్టు నుంచి నీటిని పంపిణీ చేసేందుకు నిర్మిస్తున్న ఇంటేక్ వెల్ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు నీటిని పంపిణీ చేసేలా ఇక్కడ జరుగుతున్న పనులను అధికారులు ఆమెకు వివరించారు. వేములకోటతో పాటు ఇడుపూరు 1, ఇడుపూరు 2, దేవరాజు గట్టు గ్రామాలలో నిర్మిస్తున్న పునరావాస - పునర్నిర్మాణ కాలనీలను కూడా కలెక్టర్ సందర్శించి బాధిత ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన వసతులు కల్పించి త్వరగా పరిహారం అందేలా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు.

**కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే :** వెలుగొండ ప్రాజెక్టు సంబంధిత పనులు, ముంపు గ్రామాలు, పునరావాస - పునర్నిర్మాణ కాలనీలను సందర్శించేందుకు వచ్చిన కలెక్టర్ ను మార్కాపురం ఎమ్మెల్యే శ్రీ.కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి ప్రాజెక్టు త్వరగా పూర్తయి ప్రజలకు దాని ఫలాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దిశగా అవసరమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తానని కలెక్టర్ చెప్పినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ ను, అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజాప్రతినిధులమైన తాము ఈ ప్రాంత అభివృద్ధికి (తరువాయి 4లో...)

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు

## ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 2)
సార్వత్రిక ఎన్నికలు, కౌంటింగ్ అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా ముండ్లమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శంకరాపురం గ్రామంలో పోలీస్ పికెట్ ను ఏర్పాటు చేశారు. 23 డిసెంబర్2023 నుండి ఏఎస్ఐ ఎ వెంకటేశ్వరరావు ముండ్లమూరు పిఎస్ పరిధిలో డ్యూటీలు నిర్వర్తిస్తున్నాడు. సామజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్నట్లుగా ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో ఎటువంటి హత్యాయత్నం ప్రయత్నాలు లేదా రెండు వర్గాల మధ్య పరస్పర దాడులు కానీ జరగలేదు. ఇందుకు సంబంధించి బాపట్ల జిల్లా, అద్దంకి పరిధిలో తిమ్మయాపాలెం గ్రామా పొలాల్లో జరిగిన ఘటనపై అద్దంకి పిఎస్‌లో క్రైమ్ నెంబర్ 212/2024 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంకరాపురం గ్రామంలో ఉన్న గ్రూపుల మధ్య గొడవలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఉన్నందున్న పికెట్ ను కొనసాగించటం జరిగింది. ఈ క్రమంలో జూన్ 26 వ తేదీ న ఎ.వెంకటేశ్వరరావు ఏఎస్ఐ ఉదయం షిఫ్ట్ లో ఉండి సాయంత్రం నాలుగు గంటల సమయంలో తనకు తెలిసిన వ్యక్తులతో కలిసి శంకరాపురం గ్రామము బయటకు వెళ్లి యూనిఫాంలో మద్యం సేవించి ఈలలు వేస్తూ పాటలు పాడుతూ క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించటం వలన సదరు విషయం జూన్ 29వ తేదీన ప్రకాశం జిల్లా ఎస్పీ దృష్టికి రావడంతో ఏఎస్ఐను వేకెన్సీ రిజర్వ్(వీఆర్)కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. అదే విధంగా ఎస్‌డిపీఓ దర్శి ఆధ్వర్యంలో ఎంక్వయిరీ కండక్ట్ చేయటం జరిగింది. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక పంపగా గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఈ రోజు సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణ రాహిత్యం, అవినీతి ఆరోపణలు వస్తే పూర్తిస్థాయి విచారణ చేపట్టి నిజనిర్ధారణ అయితే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

## కలెక్టర్‌ను కలిసి విన్నవించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 2)
పశ్చిమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. వెలుగొండ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంకు చేరుకున్నారు. (తరువాయి 4లో...)

# నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

## ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చిన మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 2)
దశాబ్దాల కాలంగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించారు. మంగళవారం సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వరికపూడి సెల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగు, తాగునీటి అవసరాలను తీర్చాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీపై ఉందని ఆయన చెప్పారు. (తరువాయి 4లో...)



దయాలసిస్ రోగులకు నూతన పింఛన్ నమోదు చేయని మేనేజర్
అల్లాడుతున్న దయాలసిస్ రోగులు
పట్టించుకోకుండా షికార్లు చేస్తున్న మేనేజర్
పట్టించుకోని ఆసుపత్రి సూపరింటెండెంట్
చార్జీలకు డబ్బులేక అల్లాడుతున్న దయాలసిస్ రోగులు
ఎమ్మెల్యే సారూ మీరైనా మా ఫించన్‌ల గురించి పట్టించుకోండి

# డయాలసిస్ రోగులకు మేనేజర్ శాపం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 2)
రాష్ట్రమంతా ఫించన్ పండుగతో సంతోషంగా ఫించన్ దారులు ఒకవైపుంటే ... కిడ్నీ వ్యాధులతో సతమతమవుతున్న దయాలసిస్ రోగులకు ఫించన్ పండుగ జరుపుకోవడానికి కనిగిరి దయాలసిస్ మేనేజరు శాపంగా మారాడు. కనిగిరి దయాలసిస్ కు కనిగిరి నుండే కాకుండా నెల్లూరు జిల్లా నుండి కూడా దయాలసిస్ చేయించుకునేందుకు వస్తుంటారు. వారికి కనిగిరికి నెలకు 12 సార్లు దయాలసిస్ చేయించుకోవాలి . కనిగిరి సెంటర్ కు రావాలంటే దాదాపు రూ.1000ల నుండి రూ.2000లు ప్రయాణపు ఖర్చులు అవుతాయి. రావడానికి 108 ద్వారా వచ్చినా కూడా తిరిగి వెళ్ళేందుకు మాత్రం సొంత ఖర్చులు వెచ్చించాల్సి వస్తుంది. గత ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకు దాదాపు 20 మంది నూతన దయాలసిస్ రోగులు కనిగిరి దయాలసిస్ సెంటర్ లో చేరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 4-5 దయాలసిస్ లు పూర్తి చేసుకున్న రోగులకు నూతన ఫించన్ కొరకు దయాలసిస్ సెంటర్ మేనేజరు ద్వారా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేయాలి. ఎన్నికల కారణంగా మే నెల నుండి ఆప్షన్ ను తొలగించారు. కాని నూతన ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి నూతన ఫించన్ నమోదు చేసుకునేందుకు ఆప్షన్ ఉంచారు. దీంతో నూతన ఫించన్ నమోదు చేయమని రోగులు మేనేజరును అడుగుతున్నా ఆ చూద్దాంలే.... చేద్దాంలే అని కసురుకుంటూ సమాధానమిస్తున్నాడని రోగులు వాపోతున్నారు.

**హాజరు వేసుకొని బజారులో షికార్లు**

కనిగిరి దయాలసిస్ మేనేజరు పని ప్రదేశం లో ఉండకుంటా బయట పచార్లు చేస్తున్నట్లు , సమస్య ఉంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక దయాలసిస్ రోగులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఉదయాన్నే మేనేజరు వచ్చి హాజరు(బయోమెట్రిక్ ) వేసుకొని బజారులో పచార్లు చేస్తుంటాడని... పని ప్రదేశంలో భాద్యతగా విధులు నిర్వర్తించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం దయాలసిస్ రోగులకు ఆదరువుగా ఉండేందుకు ఫించన్ ద్వారా రూ.10000లు -రూ.15000లు అందిస్తుంది. కాని మేనేజరు నిర్లక్ష్యపు వైఖరి వల్ల రోగులు జూలై నెలలో ఫించన్ ను కోల్పోయారు. అదే ఆప్షన్ వచ్చిన సమయంలో నమోదు చేసి ఉంటే ఈ నెలలో అందరితో పాటు ఫించన్ ను అందుకునే వారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఉగ్ర స్పందించి సదరు మేనేజరుపై చర్యలు తీసుకొని తమకు ఫించన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని దయాలసిస్ రోగులు కోరుతున్నారు.



# వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు

కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, సరఫరా చేస్తున్న మంచి నీటిట్యాంకుల సంఖ్యను కూడా పెంచాలని కలెక్టర్ ను కోరినట్లు చెప్పారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, సూపరింటెండెంట్ ఇంజనీర్లు అబూత్ అలీమ్ (ప్రాజెక్ట్స్), మర్దన్ అలీ (ఆర్.డబ్ల్యు. ఎస్.), భూసేకరణ స్పెషల్ కలెక్టర్ ఝాన్సీ లక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు డి నాగజ్యోతి (కంభం), సత్యనారాయణ (మార్కాపురం), డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సాయి కుమార్, ఆయా మండలాల ఎం.డి.ఓ.లు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఉన్నారు.









## ప్రజా సమస్యలు పరిష్కరించండి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను , వెలుగొండ ప్రాజెక్ట్ గురించి కలెక్టర్తో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్తో మర్యాదపూర్వకంగా భేటీ అవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మార్కాపురం పట్టణ, పొదిలి పట్టణ, ఇతర మండలాల్లోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పశువులకు మంచినీరు అందటం లేదని కలెక్టర్కి తెలియజేసినట్లు కందుల తెలిపారు. గత ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును మూలన పడేసిందని, ప్రాజెక్టులో భాగమైన డ్యాంలకు కొంత నీటితో నింపే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం దాన్ని సద్వినియోగం చేసుకోలేదన్నారు. మొదటిగా డ్యాముల్లో కనీసం ఐదు టీఎంసీల నీటిని నింపాలని కలెక్టర్కి విన్నవించామని, ముంపు నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరానని చెప్పారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొన్నారు.



## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

మాచర్ల పురపాలక సంఘ ప్రజల దాహార్తిని శాశ్వతంగా పరిష్కరించేందుకు బుగ్గ వాగు స్కీం ద్వారా పైపు లైన్ నుంచి పురపాలక సంఘ ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలోని ఇంటింటికి తాగునీరు, కొళాయిలు ఏర్పాటు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ప్రభుత్వాసుపత్రులతో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాల్సి ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## ప్రతి ఒక్కరు చట్టలపై అవగాహన పెంచుకోవాలి

### వెంకటగిరి పోలీస్ శాఖ

**(షణ్ముఖ వెలుగు, వేంకటగిరి ఇంచార్జి, జులై 2)**

దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలులోకి వస్తున్నాయని,ఎవరికీ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రతిఒక్కరూ అన్ని సెక్షన్లపై అవగాహన కలిగి ఉండాలని వేంకటగిరి పోలీస్ శాఖ వారు తెలిపారు. మంగళవారం వేంకటగిరి బస్సు స్టాండ్ లో ప్రజాలకు ఏర్పాటు చేసిన సమావేశంలో వేంకటగిరి పోలీస్ శాఖ వారు క్లుప్తం నూతన చట్టం కేసుల విచారణ, విధి విధానాలు, విచారణ పద్ధతులు, శిక్షలలో మార్పు ఉంటుందని అన్నారు. ప్రజలకు మరింత వేగంగా సమర్థవంతం సేవలందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. అలాగే, ప్రతి కేసును పక్కాగా విచారణ జరపాలని, సాక్షుల వాంగ్మూలం తదితర సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. సీసీటీఎన్ఎస్ ఆన్లైన్లో ప్రతి అంశాలను రైటర్స్ అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో వేంకటగిరి పోలీస్ శాఖ తదితరులు ఉన్నారు.



## విద్యుత్ హెల్పర్ల నిర్లక్ష్యంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నేలపాలు

### పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 2)**

చేజర్ల మండలం మాముడూరు గ్రామ విద్యుత్తు లైన్ కి సంబంధించిన లక్ష రూపాయలు విలువ చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆ గ్రామ విద్యుత్తు హెల్పర్ల నిర్లక్ష్యం వలన నేలపాలయ్యింది.అలాగే ఆ గ్రామంలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతుండడం గమనార్హం. మండల విద్యుత్ శాఖ అధికారి చొరవ తీసుకొని పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు పగలు వెలగకుండా విద్యుత్తుని ఆదా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే లక్ష రూపాయలు విలువ గలిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అక్కడ నుండి సబ్ స్టేషన్ కి తరలించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పొదలకూరులో సర్వేపల్లి ఎమ్మెల్యే

### సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి పర్యటన







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 2)**

ఆర్ఆర్ కాలనీలో శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్లు కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. మూడో సారి సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన తర్వాత మొదటిసారి పొదలకూరుకు విచ్చేసిన సోమిరెడ్డికి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.

# కమిషనర్‌ను కలసిన మానవ హక్కుల సంఘం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 2)
పొదిలి నగర పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అద్వానస్థితిలో ఉందని, డ్రైనేజీ వ్యవస్థ బాగుపడేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డికి మార్కాపురం నియోజకవర్గ మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘం అధ్యక్షుడు గౌడిపేరు కిషోర్ కుమార్, పొదిలి మండల మహిళా విభాగం సభ్యురాలు ఎర్రంపల్లి కిరణ్మయి లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి రానున్న రోజుల్లో పొదిలి డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి సారిస్తామని తెలిపారు.

# ఉద్యోగులు, కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

## సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 2)
సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం రీజియన్ ఆర్ఎం బి.సుధాకర్ డిపో మేనేజర్‌ని కలిసి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్జీ అందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపోలో గ్యారేజీ, బస్సు క్లీనింగ్, కాంప్లెక్స్ స్వీపర్స్ విచారణ కేంద్రంలో ఉద్యోగులు, కార్గోలో పని చేస్తున్న ఉద్యోగులకు ఆరు మాసాల నుంచి సంవత్సరం దాకా వేతన బకాయలు ఉన్నాయి. ఈ వేతన బకాయిలు కాంట్రాక్టర్లు చెల్లించాలి కాంట్రాక్టర్లకు ఏపీఎస్ఆర్టీసీ చెల్లిస్తుంది అయితే ప్రస్తుతం బకాయిలు వల్ల ఉద్యోగులు ఆందోళనతో ఉన్నారు. ఈ విషయమై సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడ రేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి రీజియన్ అధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు తదితరులు ప్రకాశం రీజియన్ రీజినల్ మేనేజర్ బి సుధాకర్ ని కలిసి మాట్లాడారు. వెంటనే డిపో మేనేజర్ తోటి కలిసి మాట్లాడటం జరిగింది. అధికారులు వెంటనే సమస్యను పరిష్కారం చేస్తావని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఝాన్సీ, మాధవి, సృజన, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటిని కలిసిన రాయపాటి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 2)
అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను రాయపాటి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపాలని ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించాలని పారిశ్రామిక రంగంగా పరిశ్రమలు తీసుకు వచ్చి ప్రకాశం జిల్లా విద్యార్థి యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, కార్తీక్, కృష్ణ సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న బింగినపల్లి సచివాలయం ఉద్యోగి భరత్

## గుడ్లూరు వెళ్లి వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ చేసిన వైనం

## హర్షం వ్యక్తం చేసిన పెన్షన్ తీసుకున్న వృద్ధాప్య మహిళ నూకసాని కామేశ్వరమ్మ

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూలై 2)
మండలంలోని బింగినపల్లి గ్రామ నివాసి వృద్ధాప్య మహిళ నూకసాని కామేశ్వరమ్మ రాష్ట్ర ప్రభుత్వం యధా ప్రకారంగా 3 వేల రూపాయల పెన్షన్ గత ప్రభుత్వంలో మంజూరు చేసింది. అయితే కామేశ్వరమ్మకు ఇప్పుడు ఒక్కసారి ఏడువేల రూపాయల పెన్షన్ అందుకుంది . వాస్తవానికి అనారోగ్యంతో బాధపడుతుంది. గ్రామంలో చూసేవారు లేక నెల్లూరు జిల్లా గుడ్లూరు గ్రామంలో తన కుమార్తె వద్ద తలదాచుకుంటుంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ మేరకు జులై ఒకటో తేదీన 7వేల రూపాయల పెన్షన్ను ఒక్కసారిగా అందిస్తామని నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పెన్షన్‌దారులకు హామీ ఇచ్చాడు. ఈ హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామ సచివాలయం ఉద్యోగి అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు, అందరివాడు భరత్ ఎట్టకేలకు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూకసాని కామేశ్వరమ్మ నివాసం వద్దకు వెళ్లి భరత్ పెన్షన్ ఆమెకు అందించడానికి ఆమె నివాస గృహం వద్దకు వెళ్లారు. ఇరుగుపొరుగువారు భరత్ తో ఆమె ఇక్కడ లేదు. గుడ్లూరు గ్రామంలో ఆమె కుమార్తె వద్ద ఉంటుంది. అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో కామేశ్వరమ్మ అక్కడ ఉంటున్నారన్న విషయం సచివాలయం ఉద్యోగి భరత్‌తో ఇంటి పక్క వారు చెప్పారు. వెంటనే స్పందించిన భరత్ హుటాహుటిన బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ పులి ప్రసాద్ యాదవ్ దృష్టికి కామేశ్వరమ్మ విషయం తెలిపారు. వెంటనే స్పందించిన పులి వీరప్రసాద్ యాదవ్ దృష్టికి గ్రామ



తెలుగుదేశం పార్టీ నాయకులు పులి నాగరాజు విషయం పులి ప్రసాద్ యాదవ్ దృష్టికి తెలిపారు. వెంటనే స్పందించిన ప్రసాద్ యాదవ్ గుడ్లూరు వెళ్లి నూకసాని కామేశ్వరమ్మకి 7000 రూపాయల పెన్షన్ పంపిణీ చేయాలని పులి ప్రసాద్ యాదవ్ పులి నాగరాజుకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో పులి నాగరాజు సచివాలయం ఉద్యోగి భరత్‌తో సంప్రదించి మంగళవారం గుడ్లూరు వెళ్లి నూకసాని కామేశ్వరమ్మ ఉన్న నివాసం వద్దకు వెళ్లి సచివాలయం ఉద్యోగి భరత్ పులి నాగరాజు ఇద్దరు కలసి నూకసాని కామేశ్వరమ్మకి గుడ్లూరులో ఏడు వేల రూపాయల పెన్షన్ అందజేశారు. సుమారు రాను పోను 70 కిలోమీటర్ల పైగానే ప్రయాణం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు సచివాలయం ఉద్యోగి భరత్, పులి నాగరాజులు. నూకసాని కామేశ్వరమ్మకి పెన్షన్ ఇచ్చినందుకు ఆమె వారిద్దరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారత నూతన చట్టాలతో ప్రజలకు సత్వర న్యాయం

**దేశంలో ఎక్కడనుండైనా బాధితులు జీరో ఎఫ్ఐఆర్‌తో ఫిర్యాదు చేసే అవకాశం**
**నూతన భారత చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి**
**ఒంగోలు డీఎస్పి కిషోర్ బాబు**




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇంచార్జి, జులై 2)
భారత ప్రభుత్వం బ్రిటిష్ చట్టాలకు స్వస్తి చెప్పి నూతనంగా తెచ్చిన క్రిమినల్, సాక్ష్య న్యాయ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని సత్వర న్యాయం పొందాలని ఒంగోలు డీఎస్పి ఎం.కిషోర్ బాబు పొరుగు రాష్ట్రాల మహిళా కార్మికులతో పాటు ప్రజలకు పిలుపు ఇచ్చారు. మంగళవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవి సీ ఫుడ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన భారత న్యాయ చట్టాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన భారత న్యాయ చట్టాల అవగాహన కార్యక్రమాన్ని సింగరాయకొండ ఎస్సై తుళ్లూరు శ్రీ రాం సమన్వయం చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పొరుగు రాష్ట్రాల మహిళా కార్మికులతో మాట్లాడుతూ ప్రజలకు న్యాయం, చట్టాలు సత్వర న్యాయం పొందే విధంగా ఈ చట్టాలు ఉపయోగపడతాయని వివరించారు. ప్రత్యేకించి చిన్నారులు, వృద్ధులు, మహిళలు, తమ వద్ద ఉండే అవకాశాలను ఉపయోగించుకుని సాంకేతిక విజ్ఞానం తో సత్వర న్యాయం పొందేందుకు ఈ చట్టాలు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రాల మహిళా కార్మికులకు వారికి అవగాహన ఉండే భాషలో నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. భారత న్యాయ సంహిత, భారత న్యాయ సురక్ష సంహిత, భారత సాక్ష్య అధినియం గురించి బ్రిటిష్ చట్టాలకు ప్రత్యామ్నాయంగా భారత ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్సై శ్రీ రాం స్పష్టం చేశారు. ఈ చట్టాల ద్వారా ప్రజలు సత్వర న్యాయం పొందేందుకు అవకాశ ముందని స్పష్టం చేశారు. నూతన చట్టాల అవగాహన కార్యక్రమంలో దేవి సి ఫుడ్స్ మేనేజర్ వేణుగోపాల రావు, అన్సారి, నాగరాజు, గిరి, దేవి సీ ఫుడ్స్ వివిధ విభాగాల ఇంఛార్జిలు, వివిధ రాష్ట్రాల నుండి పనులకు వచ్చిన మహిళా కార్మికులు, సింగరాయకొండ సర్కిల్‌లోని సచివాలయం పోలీస్‌లు సింగరాయకొండ ఏఎస్సై లు మహబూబ్ బాషా, బిగ్, స్టేషన్ వ్రాత దారుడు షాకిర్, రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 4వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలి

## చీమకుర్తి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 2)
ఎస్ఎఫ్ఐ ఈ నెల 4వ తేదీన చేపట్టే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు కోరారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల వలన నష్టపోయే పరిస్థితి ఉందని, కావున కేంద్రం చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని, నీట్ ఎగ్జాం ఏదైతే వివాదం ఉందో వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రిని అలాగే అందులో సహకరించిన విద్య అధికారులందరినీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 4 తేదీన జరుగుతున్న ఎస్ఎఫ్ఐ మిగతా విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ చీమకుర్తి లోని అన్నీ విద్యాసంస్థలకు బంద్ నోటీస్‌లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల అధ్యక్షుడు డి వాసుబాబు, మండల నాయకులు ఎన్ బ్రమ్మయ్య, ఎస్కే నాగుల్ మీరా, దుర్గరావు, తదితరులు పాల్గొన్నారు.



# లోకాయుక్త ఫిర్యాదు పై తహశీల్దార్ విచారణ

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 2)
మండలంలోని దాసర్లపల్లి గ్రామనివాసి గూడూరి కొండయ్య తన పిత్రార్జిత భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంస్థలో 29 ఆగస్టు 2023న ఫిర్యాదు చేయగా లోకాయుక్త ఆదేశాల మేరకు హనుమంతునుపాడు మండల తహసీల్దార్ కె కిషోర్ రెడ్డి నేడు దాసర్ల పల్లెకు వచ్చి ఫిర్యాదుదారని భూమి సర్వే నెంబర్ 99 బై రెండులో బై రెండు మూడెకరాల 42 సెంట్లు భూమిని పరిశీలించడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం 10 ఎకరాల 25 సెంట్లు ఈ సర్వే నెంబర్లు ఉండగా గూడూరు కొండయ్యకు పిత్రాజితంగా మూడెకరాల 42 వారసత్వ హక్కుగా వచ్చింది అయితే మొత్తం భూమిని స్థానిక దళారులు విజయవాడకు చెందిన వ్యక్తులకు అక్రమ విక్రయాలు చేయటం జరిగిందన్నారు. దీనిపై అనేక సార్లు కలెక్టర్‌ను ఆర్డిఓ ను ఎస్సీ, ఎస్టీ కమిషన్కు ఇతర అధికారులను కలిసి ఫిర్యాదులు చేయగా ఏమాత్రం స్పందించకపోవడంతో లోకాయుక్తను ఆశ్రయించడం జరిగిందన్నారు. లోకాయుక్త ఆదేశాల మేరకు ఈరోజు భూమిని పరిశీలించిన తహసీల్దార్ శుక్రవారం ఇరువర్గాలను తమ వద్ద ఉన్న హక్కు పత్రాల తోటి తహసీల్దార్ కార్యాలయానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఓ పురుషోత్తం, ఫిర్యాదుదారుడు గూడూరు కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన మానవత, చిన్ననాటి స్నేహితుల బృందం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 2)
పొదిలి నగర పంచాయితీలోని నవాబ్ మిట్టలో మంగళవారం స్వర్గస్తులైన షేక్ అర్షియా భాతిక కాయన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, చిన్ననాటి స్నేహతుల బృందం సందర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రఘడ సానుభూతి తెలిపి అంత్యక్రియలకు మానవత సంస్థ తరపున రూ.5000, చిన్ననాటి స్నేహతుల టీమ్ తరపున రూ.6000 కలిపి మొత్తం రూ.11,000 లను ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ డైరెక్టర్ కాటూరి పెదబాబు, కన్వీనర్ కె.యల్ల మంద రెడ్డి, తానికొండ వెంకట్రావు, సామంతపూడి నాగేశ్వరారావు, షేక్ బాజీ కరీముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ రసూల్ మహమ్మద్, షేక్ యాసిన్, షేక్ యస్ధన్(రోటి), డాక్టర్ నారాయణ, అశోక్ బండి తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహనా సదస్సు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 2)
జిల్లా జైలు, ఒంగోలులో కేంద్ర ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన భారతీయ నూతన న్యాయ చట్టాల గురించి జైలు సిబ్బందికి, ఖైదీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, ఒంగోలు కె.శ్యాంబాబు హాజరయ్యారు. కొత్తగా ప్రవేశపెట్టిన మూడు భారతీయ నూతన న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్షి అభియాన్ గురించి జైలు సూపరింటెండెంట్ పి. వరుణా రెడ్డి మాట్లాడుతూ అందరికీ సత్వర న్యాయం అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈ నూతన చట్టాలను ప్రవేశపెట్టారు అని తెలిపారు. అనంతరం డి.ఎస్ ఎల్ ఏ వారు నూతన చట్టాలు, ఆ చట్టాలు అమలు చేసే విధానాలు గురించి వివరించారు. అనంతరం నూతన చట్టాల అమలులో జైలు సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్త చేసి, చట్టాల విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జైలర్లు, రమేష్, ఎం శ్రీనివాస రావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలు టిడిపి జిల్లా కార్యాలయంలో
# పోటెత్తిన జనాభిమానం











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 2)
ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావును కలిసేందుకు ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తాను అని వచ్చిన వారికీ హామీ ఇవ్వడం జరిగినది. వచ్చిన అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కష్టపడి పనిచేసినందుకు అందరిని అభినందించారు.

# జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం సరికాదు

### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 2)
సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండల వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. కాకాణి పర్యటన సందర్భంగా భారీగా తరలివచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంస్కరణలలో భాగంగా ప్రతి నెల1వ తేదీ కల్లా లబ్దిదారుల ఇంటికే పింఛన్లు చేర్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పేదవాడి ఇంటి వద్దకే పెన్షన్ వ్యవస్థను నడిపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు ఇళ్లకు వెళ్లి పెంచిన పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించడం జగన్మోహన్ రెడ్డి విధానంలో భాగంగానే నేడు అనుసరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ రూపకల్పన చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టి, ప్రజలకు పరిపాలనను చేరువ చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డి నియమించిన సచివాలయ ఉద్యోగుల ద్వారానే నేడు చంద్రబాబు ప్రభుత్వం కొంతమేర లబ్ధిదారుల ఇళ్లకు పెన్షన్లు చేర్చగలిగిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా అండగా నిలిచామన్నారు. ముత్తుకూరు మండలంలో సిమెంట్ రోడ్లు, అవసరమైన చోట సైడు కాలువలు నిర్మించాం, తాగునీరు, సాగునీరు అందించామన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఏపీ జెన్కోలో వీలైనన్నీ ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ముత్తుకూరు మండల ప్రజలకు నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ అందించాం, ఫిషింగ్ జెట్టీ నిర్మాణం చేపట్టామన్నారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ విషయంలో సోమిరెడ్డి మాపై బురదజల్లడం సరికాదని పేర్కొన్నారు. కంటైనర్ టెర్మినల్ పనిచేస్తుంది, లావాదేవీలు మాత్రం తగ్గాయని పోర్టు యాజమాన్యం చెబుతుందన్నారు. ?పోర్టు కంటైనర్ టెర్మినల్ పై విచారణ జరిపించి, నిజనిజాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజలతో మమేకమై, ముందుకు సాగుతామన్నారు. రాజీ లేని పోరాటం చేస్తాం, ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. నెల్లూరు జిల్లా ప్రజలు కానీ, సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు కానీ ఎవరు ఆధైర్యపడవలసిన అవసరం లేదని కాకాణి తెలిపారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు అండగా నిలిచి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా సేవలందిస్తామన్నారు.

## జులై 7 మాదిగ ఆత్మగౌరవ దినంగా పాటిద్దాం

### ఆత్మగౌరజెండా ఎగరేద్దాం

### జిల్లా జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ






(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 2)
ఈ నెల 7న మాదిగ ఆత్మగౌరవ దినంగా పాటిద్దామని, ప్రతి గ్రామంలో ఆత్మగౌరవ జెండా ఎగురవేద్దామని జిల్లా జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా జులై 7న గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ చేయడంలో భాగంగా మంగళవారం వేమవరం కూచిపూడి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిపూడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొయిడి బసవయ్య మాదిగ, వేమవరం నూతన గ్రామ కమిటీ నాయకులు ఉచ్చూరి దావీదు మాదిగ ,బోడిపోగు మార్కు మాదిగ, ఎర్రగుంట్ల సిద్దయ్య మాదిగ, గురిజాల పౌలు మాదిగ ,గురిజాల ఏసుదాస్ మాదిగ ,కూచిపూడి గ్రామ కమిటీ నాయకులు బోడి పోగు ఆశీర్వాదం మాదిగ, వాన రాంబాబు మాదిగ, మంద ఆనంద్ మాదిగ, చిలక నాగేష్ మాదిగ, పెరికే ఆశీర్వాదం మాదిగ, గ్రామ పెద్దలు ఉచ్చూరి ఇశ్రాయేలు యోహాను ,ఆశీర్వాదం, ఏసు కొండయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జనరల్ గవర్నమెంట్ ఆస్పత్రిలో పెన్షన్ అందజేసిన ఈశ్వర వాక పంచయతి సెక్రటరీ షేక్ అహ్మద్ భాషా



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 2)
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతినెలా మొదటి రెండో తేదీ లోపే పింఛన్లను వారి ఇంటి తలుపు తట్టి పంపిణీ చేస్తున్నారు. పింఛన్‌దారులు ఇంటి దగ్గర లేని వారికి ఒకవేళ అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఉంటే వారు ఉన్న ఆసుపత్రి దగ్గరికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. తిరుపతి జిల్లా చిట్టామూరు మండల పరిధిలోని ఈశ్వర వాక గ్రామానికి చెందిన యల్లసిరి హేమలత గత నెల నుంచి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసియూలో చికిత్స పొందుతున్నారు. ఈమెకు పింఛన్‌ను వెంటనే అందించాలనే ఉద్దేశంతో ఈ విషయం తెలుసుకున్న ఈశ్వర వాక పంచాయతీ సెక్రటరీ షేక్ అహ్మద్ భాషా ఆసుపత్రికి వెళ్లి ఆమెకు పింఛను అందజేశారు. ఆసుపత్రికి వచ్చి పింఛన్ అందించినందుకు గాను పంచాయతీ సెక్రటరీకి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పనాబాక భూలక్ష్మి సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేద గిరిజనుడికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, జులై 2)
నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురంలో నివాసం ఉంటున్న ఓ నిరుపేద గిరిజనుడికి పనబాక భూలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. శ్రీనివాసపురం గిరిజన కాలనీకి చెందిన తెర్ల పాపయ్య వ్యవసాయ కూలీ పనులకు వెళ్లేందుకు పొలం గట్టుపై నడిచి పోతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడి కుడిచేయి విరిగిపోయింది. నిరుపేద గిరిజనుడి కుటుంబ పోషణ లేక ఇబ్బందులు పడుతుండడాన్ని గుర్తించిన పనబాక భూలక్ష్మి సేవా సమితి సభ్యులు పనబాక గంగరాజు సోమవారం గిరిజన కుటుంబానికి రూ.3000ల విలువ గల 50 కిలోల బియ్యం బస్తా, 500 రూపాయలు నగదు అందజేశారు.

# భార్యని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### తీర్పు వెలువరించిన మార్కాపురం కోర్టు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 2)
శిక్ష పడటంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అభినందించారు. మార్కాపురం పట్టణానికి చెందిన బాలభద్రుని రంగయ్య (62) కుమార్తె పార్వతి (35)ని మార్కాపూర్ టౌన్, శివాజీ నగర్ కు చెందిన కొసనాల శరభయ్య (39)కు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పార్వతి ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తోంది. శరభయ్య మద్యానికి బానిసై తన భార్యపై అనుమానం పెంచుకొని 16.01.2019న సుమారు 03.30 గంటల సమయంలో పార్వతి నేలపై నిద్రిస్తుండగా తన భర్త గొడ్డలి వెనుక భాగంతో తలపై కొట్టడంతో ఆమె తలపై తీవ్ర రక్త గాయమై, రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటనలో మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ కార్ నంబర్.08/2019 498(ఏ), 302 ఐపీసీ క్రింద అప్పటి మార్కాపురం టౌన్ ఎస్ఐ వై ఆంజనేయులు కేసు నమోదు చేయగా అప్పటి మార్కాపురం సీఐ వై శ్రీధర్‌రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ బాలు నాయక్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్‌లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడు పై నేరనిరూపణ చేసినందున 02.07.2024 న మార్కాపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి యమ్ శుభవాణి నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.1000లు జరిమానా, మరియు 302 యాక్ట్ క్రింద కింద జీవిత ఖైదు, రూ.1,000 జరిమానా విధించి రెండు శిక్షలు ఏకకాలంలో అమలు చేయబడతాయని తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్‌లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి మార్కాపురం సీఐ శ్రీధర్ రెడ్డి, అప్పటి మార్కాపురం టౌన్ ఎస్సై ఆంజినేయులు, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఐ.వి.శ్రీనివాసరావు మరియు మార్కాపురం కోర్టు కానిస్టేబుల్ భాస్కరరావు లను ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఈదుమూడిలో పెన్షన్‌ల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, జులై 2)
నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెంచిన పెన్షన్లు పెన్షనేర్సకు అందించడం జరిగింది. అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుర్ర వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ రంగారావు,భీమనేని తరుణ్,లంబు నాగేశ్వరరావు, కోటయ్య,ప్రతాప్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్లదారులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 2)**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సర్కిల్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను పంపి బెదిరింపులకు గురిచేస్తారన్నారు. ఆన్లైన్ పరిచయమయ్యే అపరిచితులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ యాప్లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

# స్కూల్ బస్సుకు ప్రమాదం క్లీనర్ మృతి, విద్యార్థులకు గాయాలు

**(షణ్ముఖ వెలుగు, కావలి, జులై 2)**
కావలి టోల్ ప్లాజా దగ్గర ఆర్ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. స్కూల్ విద్యార్థులు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులును కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కు తరలించారు.

# నష్టపరిహార సమస్య పై జెసికి ఫిర్యాదు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 2)**
ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి దృష్టికి కొవిలంపాడు గ్రామ పంచాయతీలో జరిగే ఎన్హెచ్ రోడ్ వర్క్లో అంకాలమ్మ దేవస్థానం ఇల్లు కోల్పోతున్న గ్రామస్తులకు నష్టపరిహారం చెల్లించాలని సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ గ్రామస్తులు కోరారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోనంకి కోయిలంపాడు గ్రామస్తులు అడిగిన సమస్యను పరిష్కారం చేయండని అధికారులకు, కాంట్రాక్టులకు వివరించారు. గ్రామపంచాయతీలో చెరువు భాగంలో పంచాయితీలో నీటి బోర్లు ఇబ్బంది కలగకుండా రహదారి నిర్మించాలని అలాగే బస్టాండ్ సెంటర్లో రోడ్డు పనులలో కొన్ని గ్రహాలకు నష్టపరిహారం చెల్లించి పనులు చేయాలని గ్రామపెద్దలు పాలపర్తి నారాయణరావు, ఆమడసాని కేశవరెడ్డి, దొనపాటి మోహన్ రెడ్డి, గోను రాజశేఖర్ రెడ్డి, సోడా ఆదినారాయణ రెడ్డి , ఏలిక నాగేశ్వరరావు తో కలిసి సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ కలిసి జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జాయింట్ కలెక్టర్ పక్కనే ఉన్న నేషనల్ హైవే డి ఈకి సిఎస్ పురం తహసీల్దార్కు పిలిచే సమస్యను పరిష్కారం చేయండి గ్రామస్తులకు సహకరించండని సూచించారు. దేవస్థానం కట్టిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలో దేవస్థానానికి స్థలం ఏర్పాటు చేయండని సర్పంచ్కు జాయింట్ కలెక్టర్ చెప్పారు. గ్రామపంచాయతీలో గ్రామకంఠంలో ఉన్న స్థలాన్ని దేవస్థానానికి పంచాయితీ తీర్మానం చేస్తామని జెసీ దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్యను పరిష్కరించాలని వెంటనే స్థలం చూసుకొని సమస్యను పరిష్కరించండని చెప్పి కనిగిరి ఆర్టీవోకి సి ఎస్ పురం తహసీల్దార్కు జేసీ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు విద్యాభివృద్ధికి మూలాలు కావాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 2)**
అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలతో కూడిన పౌష్టిక ఆహారం అందించనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాతూరులో ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి అక్కడి పరిసరాల పరిశుభ్రత, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ గురించి ఉపాధ్యాయులను అడిగి, విచారించి తెలుసుకున్నారు. పిల్లల పరిజ్ఞానాన్ని కూడా పరీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో విద్యాభివృద్ధి అద్భుతంగా ఉంటుందో ఆ రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగులో ఉంటుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పిల్లల యొక్క శారీరక దారుణ్యాన్ని పెంచేందుకు మంచి పోషకకరమైన ఆహారాన్ని అందిస్తూ అలాగే చదువుకోవడం కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసుకుంటూ, పటిష్టంగా తయారు చేసుకున్నచో అంగన్వాడి కేంద్రాలే విద్యాభివృద్ధికి





మూలాలు అవుతాయని ఆయన అన్నారు. తదుపరి చైర్మన్ అబ్దుల్ గఫార్ పిల్లలకు తయారు చేసిన భోజనమును తిని పరిశీలించి సంతృప్తికరం ఉందని తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ పిల్లల హాజరు శాతాన్ని పెంచుతూ అంగన్వాడి కేంద్రాలను ఇంకా అభివృద్ధి అయ్యే విధంగా పనిచేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి మురళి, ఉపాధ్యాయురాళ్లు రజిని, మల్లేశ్వరి, వెంకటరత్నం, ఆయాలు వనజ, సిలార్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 2)**
ఉపాధి హామీ పథకంలో కూలీలకు చెల్లించవలసిన ఆరువారాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీ డి రాజారావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలు రెండు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో వస్తువులతో కుటుంబాలు నడుస్తున్నాయని పని చేసిన చివరి రోజు బిల్లు చెల్లించాలని నిబంధన అమలు జరగడం లేదన్నారు. ఏ వారం బిల్లు ఆ వారం చెల్లించకపోతే అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని చట్టం చెబుతుందన్నారు. కానీ చట్టం ఎక్కడ అమలు జరగటం లేదని నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడం వలన కూలీలు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. నూతన ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఉపాధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో నిలిపివేశారని, వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి జాబ్ దారునికి 200 రోజులు పని 600 రూపాయల కూలి తగ్గకుండా ఇవ్వాలని మెడికల్ కిట్లు పనిముట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని రవాణా సౌకర్యం తాగునీరు పనిముట్లకు బాడుగలు ఇవ్వాలని కోరారు. ఉపాధి పని చేస్తూ ఉన్నటువంటి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఉపాధి పని చేస్తూ చనిపోయిన వారికి పది లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఉపాధిలో అవినీతి నిర్మూలించి సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెలుగొండయ్య లింగయ్య గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణాలు పాటించని రెస్టారెంట్ల పై కఠిన చర్యలు తప్పవు

## ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 2)**
నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని రెస్టారెంట్లు, బార్లలో కార్పొరేషన్ నిర్దేశించిన ప్రజారోగ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. స్థానిక మినీ బైపాస్ అన్నమయ్య కూడలిలోని తేజస్విని రెస్టారెంట్ అండ్ బార్, వనంతోపు కూడలిలోని బ్లూ ఫాక్స్ రెస్టారెంట్, బార్లను డాక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తేజస్విని రెస్టారెంట్ ట్రేడ్ లైసెన్స్, ఎం.ఓ.సి సెర్టిఫికెట్ లు పరిశీలించి, వంటశాలలో మాంసాహారం నిల్వ ఉంచడంపై





నిర్వాహకులను వివరణ కోరారు. చెఫ్ ల ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా బ్లూ ఫాక్స్ బార్ లో నిషేధిత ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లను గమనించి వాటిని నిర్వీర్యం చేసి, నిర్వాహకులకు నోటీసు అందజేశారు. వినియోగదారులకు కనీస సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం, ప్రాంగణం అత్యంత అపరిశుభ్రంగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించి డాక్టర్, మూడు రోజుల్లోగా నిర్దేశించిన ప్రమాణాలను పాటించకపోతే బార్ ను సీజ్ చేస్తామని నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం




డాక్టర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా అన్ని వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ, నిర్దేశించిన ప్రమాణాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రజలంతా పూర్తిగా అవగాహన పెంచుకుని, క్రయవిక్రయాల సమయంలో సాధారణ సంచులను మాత్రమే వినియోగించాలని డాక్టర్ వెంకట రమణ కోరారు.

# సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడికి శ్రీకారం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 2)
సంక్షేమమంటే మాట్లల్లో చెప్పడం కాదు. ప్రజాప్రతినిధులే ప్రజల వద్దకెళ్ళి ప్రజలతో మమేకమై ఆ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేర్చడమే అని సంక్షేమ పథకాల అమలులో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సోమవారం జరిగిన ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణిలో కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేసిన సచివాలయ సిబ్బంది స్థానిక తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులను మనసార అభినందిస్తున్నాను. ఉదయం ఆరింటికే ఇంటింటికి తిరిగి వయోవృద్ధులు, దివ్యాంగుల తలపులు తట్టి వారికి నగదు చేర్చడంలో మీ పాత్ర అభినందనీయం. మున్ముందు ఇదే స్ఫూర్తితో పరస్పరం సహకరించుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిట చేర్చడంలో సమన్వయం చేసుకుంటూ ముందు కెళ్ళాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకే మాతో కలిసి ఉరూరా తిరుగుతూ అక్కడక్కడా జరిగిన కొన్ని సాంకేతిక సమస్యలు ఎప్పటికప్పుడు తన దృష్టికి తెస్తూ ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణి కార్యక్రమం విజయవంతం కావడంలో తమ వంతు పాత్ర పోషించిన మీడియా మిత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

# స్పందించిన మంత్రి నారాయణ


## వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు చేపట్టాలి
## నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కుక్కల బెడద తగ్గించేందుకు చర్యలు
## చిల్డ్రన్స్ పార్క్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలి
## కమిషనర్‌ను ఆదేశించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 2)
నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లో ఉన్న చిల్డ్రన్స్ పార్కులో సోమవారం ఓ పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. పిచ్చి కుక్క దాడిలో పలువురు వాకర్స్ తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై మీడియాలో వచ్చిన కథనంపై...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెంటనే స్పందించారు. ఘటనపై నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ను మంత్రి ఆరా తీశారు. పార్కు లోపలికి పిచ్చి కుక్క ఎలా వచ్చిందనే దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు..పార్కుకు దక్షిణం వైపు ఉన్న ప్రహరీగోడ గతంలో వర్షాల కారణంగా కూలిపోవడంతో అక్కడి నుంచి లోపలికి వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. గోడ కూలిన చోట తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ వివరించారు. వెంటనే పార్కు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని మంత్రి నారాయణ కమిషనర్ ను ఆదేశించారు. పార్కుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని మంత్రి సూచించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కుక్కల బెడద తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ను ఆదేశించారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు నిర్వహించేలా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కమిషనర్ ను మంత్రి నారాయణ ఆదేశించారు.

# లైన్‌మెన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

## గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 2)
రాచర్ల మండలం, అనుముల వీడు గ్రామ వార్డ్ సచివాలయంలో పనిచేస్తూ చనిపోయిన సురేష్ నాయక్,(జూనియర్ లైన్మెన్) కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని గిరిజన సమాఖ్య ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అనుముల వీడు గ్రామ వార్డు సచివాలయంలో జూనియర్ లైన్మెన్‌గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు 19.6.2024న విద్యుత్ షాకుకు గురై తేదీ1.7.2024న హాస్పటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. కుటుంబ పోషించే వ్యక్తి చనిపోయి ఆ కుటుంబం అనేక ఇబ్బందులు పడుతుంది. దీన్ని అధికారులు ప్రభుత్వం ఆలోచించి ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉపాధి చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తోటకూర తింటే గుండె సమస్యలు రావా..

కుకూరలు ఆరోగ్యానికి చాలా మంచివి. అందులో బచ్చలికూర, మెంతి కూర, తోటకూర, గోంగూర చాలానే ఉంటాయి. ఇందులో తోటకూర గురించి తెలుసుకుందాం. దీనిని తినడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకోండి.




**తోటకూర..**తోటకూర చాలా రుచిగా ఉంటుంది. అంతే హెల్దీ కూడా. ఇది ఎరుపు, ఆకుపచ్చ, ఊదా రంగుల్లో కూడా కనిపిస్తుంది. దీనిలో కాల్షియం, మెగ్నీషియం, జింక్, ఐరన్, విటమిన్ ఎ వంటి అవసరమైనన్నీ పోషకాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల రక్త ఉత్పత్తి పెరిగి ఎముకలు దృఢంగా మారతాయి. అంతేకాకుండా షుగర్ వ్యాధి కంట్రోల్‌లో ఉంటుంది.

**ఆకుకూరలు తింటే కలిగే లాభాలు..??**

**ఎముకలకి బలం..**ఎముకల్ని బలాన్ని అందించంలో, కీళ్ళనొప్పులని దూరం చేయడంలో ఆకుకూరలు హెల్ప్ చేస్తాయి. మరీ ముఖ్యంగా, కాల్షియం, మెగ్నీషియం, జింక్, కాపర్ వంటి ఖనిజాలు ఎముకల్ని దృఢంగా చేసి సమస్యల్ని తగ్గిస్తుంది.

**షుగర్ లెవల్స్..**రక్తంలో షుగర్ లెవల్స్‌ని తగ్గించడంలో మెంతులు హెల్ప్ చేస్తాయి. ఈ ఆకుల్లోని పదార్థాలు శరీరంలో ఇన్సులిన్‌ని సరైన మొత్తంలో బ్యాలెన్స్ చేస్తాయి. చక్కెర జీవక్రియని మెరుగ్గా చేస్తాయి. దీని వల్ల రక్తంలోని అదనపు చక్కెర శరీరంలోని కణాల్లోకి వెళ్ళి షుగర్ లెవల్స్‌ని ఒక్కసారిగా పెంచదు. దీంతో షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది.







**రక్తహీనత..**తోటకూరలో ఐరన్, విటమిన్ సి, బి9 వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్త హీనత సమస్యని దూరం చేస్తుంది. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే అలసట, బలహీనత, కళ్ళు తిరగడం, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి.

**జీర్ణ వ్యవస్థకి..**ఈ తోటకూరని తీసుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. దీనిని తినడం వల్ల కడుపు నొప్పి, అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, గుండెల్లో మంట, విరోచనాలు, యాసిడ్ రిఫ్లక్స్ వంటి అనేక జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇది జీర్ణ వ్యవస్థని బలంగా చేసి పోషకాలను అందిస్తుంది. దీంతో పాటు గ్యాస్ట్రిక్ సమస్యని కూడా దూరం చేస్తుంది.


**గుండె ఆరోగ్యం..**తోటకూర ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ గుండెని ఆరోగ్యంగా ఉంచి గుండె సంబంధిత సమస్యల్ని దూరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేస్తుంది. గుండె కండరాలని బలంగా చేసి రక్త కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. దీంతో గుండెపోటు, రక్తం గడ్డకట్టే ప్రమాదం తగ్గుతుంది.

# బెల్లం టీ తాగితే ఆరోగ్యానికి మంచిదేనా..


సాయంత్రం ఓ కప్పు టీ తాగితే మీరు రీఫ్రెష్‌గా ఫీల్ అవుతారు. సాధారణంగా టీలో పంచదార వేసుకుంటాం. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదని, చాలా మంది బెల్లానికి షిఫ్ట్ అవుతున్నారు. మరి బెల్లంతో టీ తాగితే లాభాలుంటాయా.. ఎలాంటి బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి.

**బెల్లం టీ..**నిపుణుల ప్రకారం, టీ బెల్లంతో చేసుకుని తాగడం అంత మంచిది కాదు. దీని వల్ల కూడా నష్టాలున్నాయి. బెల్లం, పాలు వ్యతిరేక గుణాలు కలిగి ఉంటాయి. ఇవి కలిసినప్పుడు నష్టాలు వస్తాయి. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే సమస్యలే ఉంటాయి.

**టీ తాగడానికి బెస్ట్ టైమ్ ఇదే..??**



**బెల్లంతో లాభాలు..**బెల్లం ఐరన్‌కి గొప్ప మూలం. హిమోగ్లోబిన్‌ని పెంచుతుంది. ఆక్సీజన్‌ని శరీరానికి సరఫరా చేస్తుంది. ప్రతిరోజూ బెల్లం తీసుకుంటే బాడీలో ఐరన్, మినరల్ అవసరాలను తీరొచ్చు. రక్తహీనతతో బాధపడేవారికి ఇది బెస్ట్. రోజువారీ ఫుడ్‌లో బెల్లాన్ని యాడ్ చేస్తే చాలా మంచిది. అలా అని టీలో ఎక్కువగా వేసుకోవద్దు.





**జీర్ణక్రియ..**బెల్లం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. చక్కెరతో పోలిస్తే బెల్లం మంచిదే. దీనిని తీసుకుంటే జీవక్రియ పెరిగి బరువు తగ్గుతారు. అయితే, మలబద్ధకంతో బాధపడేవారు వేడినీటిలో బెల్లం వేసుకుని తాగమని చెబుతారు.

**బరువు తగ్గడం..**బెల్లం తీసుకుంటే బరువు తగ్గుతారు. ప్రాసెస్డ్ షుగర్‌తో పోలిస్తే ఇందులో తక్కువ కేలరీలు ఉంటాయి. తియ్యని ఆహారాలు, డ్రింక్స్‌కి ఇది హెల్దీ ఆల్టర్నేటివ్. అదనంగా బెల్లంలో ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో జీవక్రియ సరిగ్గా ఉంటుంది.

**రోజూ బెల్లం టీ..**రోజూ బెల్లం టీ తాగితే జీర్ణవ్యవస్థకి మంచిదే. అయితే, తక్కువ మోతాదులోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే హెల్త్ డిస్టర్బ్ అవుతుంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com